


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 19 మే 2025 పేజీలు 8


# నేడు నల్లమలలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఇందిర సౌరగిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం
- 6 లక్షల ఎకరాలలో 12600 కోట్ల రూపాయలతో 2 లక్షల మంది రైతులకు ప్రయోజనం
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** శతాబ్దాల కాలం నుండి అడవులను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కల ఇందిరా సౌర గిరి జల వికాసంతో సహకారం కానుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు నాగర్ అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ లతో కలిసి ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు బహిరంగ సభ, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు, ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాట్లను, హెలిపాడునిర్మాణ పనులను, మీడియా పాయింట్ ఏర్పాట్లు, బారీ కెడింగ్, బందోబస్తు వంటి అంశాలను ముఖ్య మంత్రి భద్రత సిబ్బందితో కలిసి పరిశీలించి మాట్లాడారు అడవిని నమ్ముకున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలి ఇచ్చి బోర్లు వేయించి సౌర విద్యుత్ ద్వారా సాగునీటి వసతులు కల్పించి పండ్ల తోటలను పెంచుకునే విధంగా పండ్ల మొక్కలు నాటి లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక ఎకరానికి ఆరు లక్షల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం నిధులనుండే ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా అడవి బిడ్డల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి 12600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల ఎకరాలకు 2 లక్షల రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు మంత్రి వివరించారు ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ నిరాదరణకు గురైన గిరిజనులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో



రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గిరిజనుల ఆదాయాన్ని పెంచే కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం మొదలుపెట్టనుందని రాష్ట్ర ముఖ్య మంత్రి లాంచనంగా ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి గిరిజన సోదరులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సూచించారు. ఈ పథకాన్ని మా పాలమూరు జిల్లాలో ప్రారంభిస్తు న్నందున మహబూబ్ నగర్ జిల్లా గిరిజన సోదరుల తరపున గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని బ్రతికే గిరిజన సోదరులు సోమవారం జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు దాదాపు 40 వేల మంది గిరిజనుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వివరించారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాట్లాడుతూ. గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనుల పోడు భూముల్లో అధునాతనమైన యాంత్రిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసే విధంగా గిరిజనులను సమగ్ర అభివృద్ధి వైపు పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని ప్రవేశపెట్టనుందని, తెలిపారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మా నియోజకవర్గ ప్రజల మధ్యలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ గిరిజనులందరూ ఆనందోత్సవాలను వ్యక్తం చేశారని తెలిపారు. నల్లమల్ల గిరిజన ప్రజల చిరకాల స్వప్నం ముఖ్యమంత్రి సాకారం చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం చాలా ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

# భూకబ్జా బట్టబయలు..!

- కెసిఆర్. కేటీఆర్.... భూ కబ్జాల నిరంజన్ రెడ్డి నీ.. సమర్థిస్తారా..? సస్పెండ్ చేస్తారా...?
- సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే మెఘా రెడ్డి ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. జోగులాంబ గద్వాల కలెక్టర్
- భూ కబ్జాలు నిజమేనని ఆధారాలు బయట పెట్టిన ఎమ్మెల్యే
- నిరంజన్ రెడ్డి హటావో.. సేవ్ వనపర్తి.. చేంజ్ వనపర్తి నినాదంతో ప్రజల ముందుకు వచ్చాం
- ఇకనుండి నిరంజన్ రెడ్డి అవినీతిని ఒక్కొక్కటిగా బయటపెడతాం
- త్వరలోనే వ్యవసాయ శాఖ లో సబ్సిడీ పెట్రోల్ బంకుల అవినీతిని బయటికి తీస్తాం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తొమ్మిదిన్నర ఏళ్ల పాటు బిఆర్ఎస్‌లో అధికారంలో ఉన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని కృష్ణానదిని కబ్జా చేసి పామ్ ఆయిల్ తోటలను సాగు చేశారని గతంలో చేసిన ఆరోపణలకు కట్టుబడి న వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి ఇటీవల సీఎం రేవంత్ రెడ్డికి. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.. ఈ ఫిర్యాదు పై రాష్ట్ర ఇన్ఫోసిస్మెంట్ అధికారులు గద్వాల రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కుటుంబీకులకు ఉన్న భూమి ఎంత..? వారు కబ్జాలో ఉన్న భూమి ఎంత..? అని అధికారులు సర్వే చేయగా మానవపాడు మండలం సండూరు గ్రామంలో గల నిరంజన్ రెడ్డి ఫామ్ హౌస్ లో సర్వేనెంబర్ 57 లో 2.19 ఎకరాల కృష్ణానది భూములను కబ్జా చేసినట్లు గద్వాల జిల్లా కలెక్టర్ మానవపాడు రెవెన్యూ శాఖ అధికారులు తేల్చారని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నీ బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మనోపాడు మండలం, సండూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు.తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బి అర్ ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బి అర్ ఎస్ నాయకులరా తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 కోట్ల రూపాయలతో చెరువుల పునరు ద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
19 మే 2025

## భూకబ్జా బట్టబయలు..!

(మొదటిపేజీ తరువాయి)

మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై ముసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారు తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, %జూఎఎ% సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి. కొట్ర యువకుడు మృతి



**వెల్దండ. మేజర్ న్యూస్.** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ సమీపంలో ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడి కొట్ర గ్రామానికి చెందిన బూత్కూరీ రమేష్ (30)అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కోట్ర గ్రామానికి చెందిన బూత్ కు పూరి. రమేష్ శనివారం సాయంత్రం వ్యక్తిగత పని నిమిత్తం మండల పరిధిలోని అజలాపూర్ గ్రామానికి వెళ్లి అర్ధరాత్రి సమయంలో కోట్ర గ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బైరాపూర్ గ్రామం మీదుగా వస్తుండగా మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి చెట్ల పోదల్లోకి దూసుకెళ్లింది. చెట్ల పథంలో ఉన్న బండరాయికి రమేష్ తలగడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం అటుగా వెళ్లిన బైరాపూర్ గ్రామం వ్యవసాయదారులు ఈగతజీవిగా పడి ఉన్న రమేష్న చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన వెళ్లిన పోలీసులు మొబైల్ ఫోన్ ఆధారంగా కొట్ర గ్రామ రమేష్గా గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం చేశారు. మృతుడు రమేష్కు భార్య లక్ష్మీదేవి తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి మరణం బాధాకరం





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంకాల శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక మరణం బాధాకరమని కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యంగంపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహానికి వేరువేరుగా పూలమాలు వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, వారి వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో ఆదివారం బాలరాముల మృతి చెందడంతో జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి రూ.5000లు ఆర్థిక సాయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా పంపించారు. స్థానిక నాయకులు భౌతిక దేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చాకలి రాకేష్, వెంకటేష్, మాదిగ బాల బుచ్చన్న, తిమ్మన్న తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే "ఇందిరా జెల్ గిరి వికాస్" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చెంచు, లంబాడా, గిరిజన తెగల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ. 12100 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా జెల్ గిరి వికాస్" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేడు (19/05/25) సోమవారం రోజున ఉదయం 11 గంటలకు అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ లో ప్రారంభించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గిరిజన, లంబాడ సోదరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ఎన్, ఎస్,యు, ఐ,సంఘం నాయకులు, ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## మిడ్జిల్ అంతరాష్ట రహదారి పై ఘోర రోడ్ ప్రమాదం వ్యక్తికి తీవ్ర గాయాలు

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** బైక్ మీద వెళ్తున్న వ్యక్తి బైక్కి కారు, ట్రాక్టర్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్తో చికిత్స పొదుతున్న సంఘటన మిడ్జిల్లోని అంతరాష్ట రహదారి హెచ్ పి పెట్రోల్ పంపు ముందు చోటుచేసుకుంది. ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ గ్రామానికి చెందిన బరిగేల భాస్కర్ మధ్యహ్నం రోడ్డు వెళ్తూ అకస్మాతుగా మళ్ళడంతో దేవరకొండ నుండి వస్తున్నా కారు తగలడం జరిగింది . రానిపేట్ నుండి మిడ్జిల్ వస్తున్నా ట్రాక్టర్ రోడ్ పై పడ్డ క్షతగాత్రుని పై నుండి వెళ్ళడంతో ప్రమాదవశాత్తు కాలుకు, తలకు, మెడకు బలమైన గాయాలు తగిలాయి, కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్సులో తీసుకెళ్లగా, అక్కడి వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## కుక్కల బెడద నుండి జింకను కాపాడిన రైతులు : ఎస్సై కుర్మయ్యకు జింకను అప్పగింత



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ పోలీస్ స్టేషన్ రాయికోడ్ గ్రామానికి చెందిన రైతులు తేదీ 17.05.2025 శనివారం రోజు సాయంత్రం తమ వ్యవసాయ పొలాల దగ్గర పనులు చేస్తుండగా ఒక జింకపిల్లను కుక్కలు దాడి చేస్తుండగా గమనించిన అట్టి రైతులు ఆ కుక్కల బెడద నుంచి జింక పిల్లను రక్షించి సదరు జింకను నర్వ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కురుమయ్యకు అప్పగించడం జరిగింది. నర్వ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి .కురుమయ్య అట్టి జింకను ఫారెస్ట్ అధికారులకు తదుపరి సంరక్షణ నిమిత్తం ఆదివారం రోజు ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగినది.

## విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్ :** అకాల వర్షాలు ఈదురుగాలకు విద్యుత్ వైరు తెగి వ్యక్తి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో చోటుచేసుకుంది .గ్రామస్తుల తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పెద్ద గొల్ల చంద్రన్న( 56) ఆదివారం సాయంత్రం ఈదురుగాళ్లతో కూడిన వర్షం కురవడంతో తన ఇంటి ముందు ఉన్న కట్టెలను ఇంట్లో వేసేందుకు బయటకు వచ్చి కట్టెలు తీస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ వైరు తెగి పెద్ద గొల్ల చంద్రన్న పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ దుర్ఘటనపై స్థానిక ఏఎస్ఐ వెంకటస్వామి ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు .శవాన్ని పోస్టుమార్టం కై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పానుగంటి దేవదాసు భవ్యశ్రీల వివాహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట బిళ్ళ కంటి రాజు శ్రావణ్ కుమార్ ఆర్ వెంకటయ్య హర్య నాయక్ పానుగంటి ఓంకార్ కురుమయ్య, వాల్ దాసు, లచ్చ గౌడు చిక్కంండ్ర లక్ష్మయ్య రాముడు శివాజీ సురేందర్ అనిల్ భాస్కర్ ప్రవీణ్ తదితరులున్నారు

## అడ్డాకులలో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ



**అడ్డాకుల, మేజర్న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి వివాహ, పుట్టు వొల్లెలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని పొన్నకల్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హేమ వర్ధన్ రెడ్డి, పల్లవి రెడ్డి దంపతుల కుమార్తె, రితిక రెడ్డి, సాయి వర్ధన్ రెడ్డిల పుట్టు ఒల్లేలు కార్యక్రమానికి హాజరై చిరంజీవులును ఆశీర్వదించారు. శివాంజనేయ దేవాలయంలో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర చారి సోదరి నిత్య, వినయ్ కుమార్ ఆచారిల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## వదు వరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన ముక్కరి లక్ష్మి ముక్కరి వెంకట్ రెడ్డిల కుమారుడు కృష్ణ కుమార్ రెడ్డి పల్లవి ల వివాహ రిషిప్షన్ లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజి యం పి పి మహదేవన్ గౌడ్ ,పానుగల్ సింగిల్ విండో మాజి వైస్ చైర్మెన్ భాస్కర్ యాదవ్ ,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి ఖాజమైనద్దిన్, సాక్షి విలేఖరి విమల్ కుమార్, హనుమంత్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, కండక్టర్ రాజుగౌడ్, కృష్ణముదిరాజ్,రామకృష్ణా వెంకటేష్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు శాసనసభ్యులు తూ డి మేఘారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణం లోని ఆర్,జి గార్డెన్ లో నిర్వహించిన రామచంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ఆంజనేయ చారి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు.దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కావలి భాస్కర్ కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో పాటు ఫోటోలు దిగి సందడి చేశారు.నాగవరం గ్రామంలో నిర్వహించిన దినేష్ భానుప్రియల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వదూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్నా కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర గౌని పద్మ రా వ రా ం జ నే య ు ల ు కుమారుడు గౌని వేణు మరియు కురువ బీరప్ప కుమార్తె పుష్పలత వివాహం శ్రీనివాస గార్డెన్ నందు జరిగిన వివాహానికి మరియు చిన్న రాజమూర్ గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కోమటి నర్సింలు మనుమరాలు వివాహానికి మరియు దేవరకద్ర గ్రామ వాస్తవ్యులు హరిజన్ గోపి శ్రీనివాసులు కుమార్తె స్వప్న వివాహానికి అదేవిధంగా చిన్న రాజమూర్ ఆంజనేయస్వామి గర్భాలయ పూజారి అన్మేషాచారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మరియు వివిధ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ .ఒబిసి మండల అధ్యక్షులు గోపాల్. మండల యువజన అధ్యక్షులు గోవర్ధన్ .మాజీ సర్పంచ్ కురువ శేఖర్ . సైబ శ్రీనివాస్ .అల్లి కురుమయ్య .ఒన్నడి రాజు .రామయ్య . సంజన్న. బలిజ శేఖర్ . సంజప్ప . బలిజ రమేష్ .రాము శ్రీనివాస్ సాగర్ .తూట్ల వెంకట్ ఎల్లాస్వామి. బాలు . మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు..

# సొంత అత్తను ఇంటినుంచి గెంటివేసిన కోడలు....
# నిలువ నీడకోసం అల్లాడుతున్న అత్త జేరిపోతుల యాదమ్మ

- తన అత్తగారి ఇంటిలోనే ఓ గదిని కేటాయించి తనకు తగిన న్యాయం చేకూర్చండి
- మానవత్వాన్ని మంటగలుపుతున్న తన కోడలినుంచి తనకు తగిన ఆశ్రయం కలిగించి ఆదుకోండి
- గత మూడేళ్ళుగా సొంత గూటికోసం తనను మానసికంగా వేధిస్తున్న కోడలికి తగిన హితోపదేశం కలిగించండి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గతంలో ఇళ్ళల్లో కోడ ళ్ళమీద అత్తల పెద్దరికం అధికంగా ఉండేది. నేడుమాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుంది. సాక్షాత్తూ అత్తకు సంబంధించిన ఇంటినుంచే అత్తను ఇంటినుంచి గెంటివేసింది. దీంతో గత మూడేళ్ళుగా ఆ అత్త నిలువ నీడకోసం అటు కోర్టుచుట్టూ-ఇటు పోలీస్ స్టేషన్,ఆర్డీవో కార్యాలయంచుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికి ఆ వృద్ధ వితంతు మహిళకు తగిన న్యాయం లభించడంలేదు. తన కోడలి మానసిక వేధింపులు,బెదిరింపులనుంచి తనకు విముక్తి కలిగించి, తన ఇంటిలోనే తగిన నిలువ నీడను కల్పించేందుకు మానవతాధృక్పదంతో స్పందించి తనకు తగిన న్యాయం చేకూర్చాలంటూ మొరపెట్టుకుంది. చివరికి బాధితురాలు యాదమ్మ ఆదివారం ప్రత్యేకంగా విజయనగర్‌కాలనీలోని జన్మభూమి మహిళా మండలి అధ్యక్షురాలు సి.ఆర్.స్వరూపారాణిని ఆశ్రయించి,తమ గోడును మొళ్ళదీసుకుంది. వృద్ధ వితంతు మహిళకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....నారాయణగూడ విక్రమ్‌నగర్ రెడ్డి కాలేజీ వెనుకగల ప్రాంతానికి చెందిన జేరిపోతుల యాదమ్మ (62) భర్త స్వర్గీయ చంద్రకుమారస్వామి ఎస్.బి.ఐ. బ్యాంకు ఉద్యోగి. యాదమ్మకు ఓ కొడుకు,ముగ్గురు కూతుళ్ళు ఉండెవారు. రిటైర్ అయిన తర్వాత 2017లో యాదమ్మ భర్త చనిపోయిన అదే సంవత్సరంలో కొడుకు రఘురామ్‌కూడ మృతి చెందాడు. భర్త నెలసరి పించన్ అప్పట్లో రూ.25వేలు వచ్చేది. అయితే,కూతుళ్ళ పెళ్ళిలకోసం పించన్‌నుంచి రుణం తీసుకోవడంతో, ఆ పించన్ కాస్త రూ.10వేలవరకు చేరిందని, తీసుకున్న అప్పు తీరిపోవడంతో,తిరిగి నెలసరి తన భర్త పించన్ రూ.25వేలు వస్తున్నాయని బాధితురాలు యాదమ్మ "మేజర్‌న్యూస్"కు,మహిళా మండలి నాయకురాలికి విన్నవించింది. 2020లో తన కోడలు తన ఇంటికి ఇద్దరు ఆడపిల్లలను తీసుకువచ్చి,తనకు మాయమాటలుచెప్పి,ఇంట్లో ప్రవేశించిందని,కేవలం కొన్ని నెలలకే తనమీద పెత్తనం చెలాయించడమేగాక, ఈ ఇల్లు తన బిడ్డలదని,ఈ ఇంట్లో ఉండేందుకు వీలులేదంటూ, దౌర్జాన్యానికి దిగడమేగాక,తనకు సంబంధించిన ఇంటి సామాగ్రినిసైతం రోడ్డుమీద పడేసి తనను ఇంటినుంచి గెంటివేసిందని బాధితురాలు యాదమ్మ తమ గోడును వెళ్ళదీసుకుంటుంది. తనకు పించన్ వస్తుందనే దురాశతో తన కోడలు శాలినీ తనకు ఇంటిలోనే నిలువ నీడలేకుండా చేస్తుందని,తాను తలదాచుకోడానికి ఓ గదిని కేటాయించాలంటూ బస్తీ కుల పెద్దలకు,సఖి సెంటర్,కోర్టులకు,సీనియర్ సిటిజన్‌కింద ఆర్డీవోకు మొరపెట్టుకున్నప్పటికి,నేటికి తనకు తన ఇంటిలోనే నిలువ నీడలేకపోవడంతో గత మూడేళ్ళుగా తన బిడ్డలవద్ద బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నానని బాధితురాలు యాదమ్మ తమ ఆవేదనను వ్యక్తంచేశారు. గతంలో తన అత్త,మామలకు సంబంధించిన 45 గజాల రేకుల షెడ్డులాంటి ఇంటిని,తన భర్త,తానుకల్సి జి+2 అంతస్తుల భవనాన్ని నిర్మించినట్లు బాధితురాలు యాదమ్మ తెలిపారు. తన కొడుకు వివాహం జరిగిన కొన్ని నెలలకే తన కోడలు తల్లిగారింట్లోనే ఉండేదని,అప్పట్లో తాను 10 నెలలపాటు రూ.10వేల చొప్పున డబ్బులను పంపించడం జరిగిందని బాధితురాలు యాదమ్మ తెలిపారు. అప్పట్లో తన అత్త అనుకోకుండా తన భర్తకు,తనకు తెలియకుండానే,ఇంటిని తన కొడుకు పేరిట రాసి ఇవ్వగా, తన కోడలుమాత్రం చాకచక్యంగా తన కొడుకుకు మాయ మాటలుచెప్పి,ఏకంగా మనుమరాళ్ల పేరిట ఇంటిని రాసుకుందని ఆమె వాపోయారు. తనకు జరిగిన అన్యాయం గురించి, తాను ఆర్డీవో కార్యాలయం,నారాయణగూడ పోలీస్ స్టేషన్,ఈస్ట్‌జోన్ డి.సి.పి.లను ఆశ్రయించడం జరిగింది. ఆర్డీవో కార్యాలయంనుంచి తనకు అనుకూలంగా స్పందన రావడంతోపాటు ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బాలస్వామికూడ స్పందించి,నారాయణగూడ పోలీసులకు ప్రత్యేకంగా తనకు తగిన న్యాయం చేయవల్సిందిగా తగిన ఆదేశాలు ఇచ్చినప్పటికి, ఆమెకు తగిన న్యాయం లభించలేదు. నారాయణగూడ పోలీసులుమాత్రం ఇది సివిల్ విషయమని, ఈ కేసులో తామేమి చేయలేమంటూ చేతులు ఏత్తేశారు. అయితే బాధితురాలుమాత్రం తన కోడలు వ్యవహారిస్తున్న తీరుపై అటు సిటీ సివిల్ కోర్టులో, ఇటు నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు వేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏట్టకేలకు తన కోడలు తనకు మంచి గదిని కేటాయించకుండ తనకు పనికిరాని స్టోర్ రూమ్‌ను కేటాయిస్తానని,ఏక్కువ మాట్లాడితే, ఈ గదినికూడ కేటాయించనని, ఏవరికి చెప్పుకుంటావో చెప్పుకో, తాను కోర్టులో చూసుకుంటానంటూ తనను బెదిరిస్తుందని బాధితురాలు కన్నీటి పర్యంతం అయ్యారు. వాస్తవానికి తనకు మంచి గదిని కేటాయిస్తానని అత్త,కొడళ్లమధ్య మధ్యవర్తిత్వం ఒప్పందంకూడ రాసుకున్నామని, తన కోడలుమాత్రం రాసుకున్న ఒప్పందాన్నికూడ కాలరాసిందని ఆమె జన్మభూమి మహిళా మండలి అధ్యక్షురాలు సి.ఆర్. స్వరూపారాణివద్ద తన గోడును వెళ్ళదీసుకుని,కన్నీటిపర్యంతంం అయ్యారు. అందుకు ఆమె స్పందించి, మీ కోడలి వ్యవహారం కేసు కోర్టులో ఉన్నందున,కొంత ఓపిక పట్టాలని,తప్పకుండా నీకు తగిన న్యాయం జరుగుతుందని,ఏమాత్రం నిరాశకు గురికావద్దంటూ బాధితురాలికి తగిన ధైర్యాన్ని నూరిపోశారు.

## తన పట్ల మానవత్వంతో స్పందించి -తనకు తగిన న్యాయం చేయండి-బాధితురాలు యాదమ్మ



తాను పలు ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్నానని,ప్రతి రోజు మందులు వేసుకుని బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నానని,తాను ఇంటిని కాజేయడానికి గదిని అడుగడంలేదని, తాను బ్రతికినంతకాలం తనకు కనీసం నిలువ నీడనైనా కేటాయిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని,తన మరణాంతరం ఇంటిని తన కోడలే పూర్తిగా వినియోగించుకోవచ్చునంటూ తాను మనఃస్సాక్షిగా తన కోడలికి విన్నవించినప్పటికి, తన కోడలుమాత్రం తనపట్ల ఏమాత్రం మానవత్వాన్ని చూపడంలేదని,తనమీద ఏందుకంత కోపమని,తనకు తన బిడ్డలతోపాటు తన మనుమరాళ్ళమీదకూడ ఎంతో ప్రేమ ఉందని, తన కోడుకుకు పుట్టిన ఆడ పిల్లలంటే తనకు ఎంతో ప్రేమ ఉండడంవల్లనే, తాను తన అత్త,మామలకు సంబంధించిన ఇంటిలోని ఓ గదిలోనే ఉంటూ బ్రతుకుతానని, తాను చనిపోయిన తర్వాత ఇట్టి ఇంటిపైన తన బిడ్డలకు ఏలాంటి సంబంధం లేదని,సర్వ హక్కులు, తన కోడలికి,మనుమరాళ్ళకే ఉంటుందని బాధితురాలు బాహాటంగా తన మనోవేదనాన్ని వెళ్ళదీసుకుంటుంది. బాధితురాలు జె. యాదమ్మ తనకు జరుగుతున్న అన్యాయం గురించి రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# తెలంగాణ విద్యుత్ కందుకూరు డివిజన్ నూతన బాడి ఎన్నిక

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 18): విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ కార్మికుల శ్రమ ఎంతో కీలకమని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జయపాల్ నాయక్, సెక్రటరీ యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి సమక్షంలో కందుకూరు డివిజన్ విద్యుత్ నూతన భాడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ గా విస్లావత్ తావు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామవత్ దన్ సింగ్ నాయక్, జనరల్ సెక్రటరీగా కేసరి, అడిషనల్ సెక్రటరీ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జైన్ సెక్రటరీ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, ఫైనాన్షియల్ సెక్రెటరీ మహేందర్ ని విద్యుత్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నారు.

# శ్రీ లింగస్వామి... శ్రీ బీరప్ప కళ్యాణానికి కేఎల్ఆర్‌కు ఆహ్వానం

- కే.ఎల్.ఆర్‌కు యాదవ సంఘాలు, స్థానిక కాంగ్రెస్ నాయకులతోపాటు కలిసి ఆహ్వాన పత్రిక అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18): నాదర్గుల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ లింగమయ్య బోనాలు శ్రీ లింగాస్వామి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి అతిథిగా కే ఎల్ ఆర్ ను ఆహ్వానించిన సంఘం సభ్యులతో కాంగ్రెస్ నాయకులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ సమీపంలోనున్న శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి యాదవ సంఘాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవం శ్రీలింగస్వామి.. బీరప్ప స్వాముల కళ్యాణానికి ఆహ్వానం అందటం సంతోషమన్నారు. వేలాదిమంది వచ్చే లింగస్వామి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులు, పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వీలైతే ప్రభుత్వ ప్రతినిధిగా కాంగ్రెస్ నాయకులను లింగమయ్య గుట్టకు తీసుకొస్తానని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కాంగ్రెస్ నాయకులు కురుమ యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతురాలుకి పలువురు నేతల నివాళులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే18)ఆమనగల్లు పట్టణ మాజీ వార్డు సభ్యులు వసుపుల సాయిలు మాతృమూర్తి మైసమ్మ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు, పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు మైసమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఖాదర్ ఖాద్రి, చంద్రయ్య, తదితరులు ఉన్నారు

# వివాహ వేడుకకు హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 18) : ఆమనగల్ పట్టణానికి చెందిన భిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈర్లపల్లి రవికుమార్, సోదరుడు ప్రవీణ్ వివాహంఆదివారం పట్టణంలోని వెంకట నరసింహ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు ఇ వివాహానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట గుమ్మకొండ రాజు , సుభాష్, అమర్నాథ్, శేఖర్, శివ, లక్ష్మణ్, ఖలీమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయండి

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి రేపు నల్లమల అచ్చంపేట ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి తొలిసారిగా అచ్చంపేట నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలకు మేరకు ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి రెడ్డి కోరారు.

## సీఎంఆర్ ఎఫ్ పథకం పేదలకు వరం

### - కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నారాయణ్ సందీప్ రెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ యువ నేత నారాయణ్ సందీప్ రెడ్డి, మండల నేత కల్లు సురేందర్ రెడ్డి అన్నారు. సిరుసనగండ్ల గ్రామంలో రామాదేవికి సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో రూ. 22 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యుడికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఉన్నవారికి కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్‌ల అధ్యక్షులకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్‌ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్ లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## తొలకరికి తయారవుతున్న రైతులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తొలకరి వర్షాలకై రైతులు వానాకాలం (ఖరీఫ్)సీజన్ వ్యవసాయ పనులకు మన రైతన్నలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సంవత్సరంకు (2025-2026)గాన తెలంగాణకు నైరుతి రుతుపవనాలు చాలా తొందరగా (ముందస్తుగా) రోహిణి కార్తెలోనే వచ్చేస్తున్నాయని వాతావరణ విభాగం వారు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు పొలాలను చదునుచేసే పనులలో నిమగ్నమయ్యారు.

# ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకు కరాటే దోహదం

### - సాధనతోనే కరాటెలో ప్రావీణ్యం సాధ్యం - బ్లాక్ బెల్ట్ డాన్-6 గ్రాండ్ మాస్టర్ రవి





**లింగాల, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకు ఎంతో దోహదపడే మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో ఒకటైన కరాటేలో నిరంతర సాధన నిర్విరామ కృషితోనే ప్రావీణ్యం సాధ్యమని బ్లాక్ బెల్ట్ డాన్-6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రవి సూచించారు. కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ నేతృత్వంలో లింగాలలో శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులకు ఆదివారం ప్రేరణ తరగతులను నిర్వహిం చారు. లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చిన్నారుల విన్యాసాల ప్రదర్శనను పరిశీలించి తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ క్రీడైనా కరాటేలో శిక్షణ భవితకు రక్షణగా ఉంటుందన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన నిహెన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే కరాటే కిక్ బాక్సింగ్ తో పాటు జోడో లను గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా వ్యాప్తి చేయడానికి బ్లాక్ బెల్ట్ మాస్టర్లచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు విద్యతో పాటు కరాటే, యోగా వంటివి చాలా అవసరమని వాటిలో శిక్షణ తీసుకొని రాణించాలని అన్నారు. తమను తాము కాపాడుకునేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా బాలికలకు వివిధ అంశాల్లో ఎదురయ్యే ఘటనలపై ఆత్మరక్షణకై మెలుకువలు నిర్మిస్తారని అన్నారు. బాలికల్లో మనోధైర్యం పెరుగుతుందని ఎలాంటి ఘటనలు ఎదురైనా ఎదుర్కొంటామని ధీమా వస్తుందని అన్నారు. చిన్నప్పటినుండి కరాటే నేర్చుకుంటే సులభంగా వంట పడుతుందని అన్నారు. ఆత్మరక్షణ విద్య వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రపంచంతో పోటీపడి గెలవగలవనే ధీమా కలుగుతుందన్నారు. శరీర దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ప్రమాదకర సందర్భాల్లో నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుస్తుందన్నారు. రెగ్యులర్గా సాధన చేయడంతో ఆలోచించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. మారుముల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంతో పాటు అటవీ ప్రాంతంలోని అపాయిపల్లిలో కరాటే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసిన బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ ను అభినందించారు. చిన్నారులు శిక్షణలో మెలకువలు నేర్చుకోవాలన్నారు. వచ్చే నెలలో నిహెరీన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా కరాటేలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచెన వారికి ఇచ్చే బెల్టులు, పథకాలు, గుర్తింపు పత్రాలు పొందే విధంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ సూచించారు. అంతకుముందు గ్రాండ్ మాస్టర్ రవిని బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

# చర్చి అభివృద్ధికి కృషి చేస్తారాజ్ కుమార్ రెడ్డి

### -ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవెనలు అందించిన ఫాదర్స్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని యేసుక్రీస్తు నిలయం చర్చిని ఆదివారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. అంతకు ముందు రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను చర్చి నిర్వాహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. చర్చిలో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని కోరుతూ చర్చి నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. చర్చిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి, సభ్యుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవెనలను అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహ కులు, క్రైస్తవులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, గోపాల్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, శివరాజ్, నర్సింహనాయుడు, ఎ.సంతోష్, అనిల్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 22న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం లక్ష్మీపూర్ లో ఈ నెల 22న స్వర్గీయ అనంత రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి చూపు బాధితులు చూపు మందగించడం దగ్గర చూపు దూరపు చూపు కంటి పొరలు తో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 సంవత్సరాల పైబడ్డ వారు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కంటి నిపుణులచే పరీక్షలు నిర్వహించుకుని వారి సలహా సూచనలు పాటించాలన్నారు. కంటి పొరలు ఉన్నవారికి కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. వారిని సొంత వాహనంలో తీసుకెళ్లి భోజన వసతులు కల్పించి ఆపరేషన్ అనంతరం వారి వాహనంలో గమ్యస్థానానికి లక్ష్మీపూర్ తీసుకొని వస్తారనీ తెలిపారు. ఈ అవకాశాన్ని కంటి చూపు బాధితులు సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డ్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రాగలరని సూచించారు. ఈ శిబిరము లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని తెలిపారు.

# నర్వ మండలంలో భారీ వర్షం : గాలివానకు విరిగిన చెట్లు





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆదివారం రోజు సాయంకాలం నాలుగు గంటలకు మొదలై ఆరు గంటల వరకు గాలి వానతో కూడిన వర్షం అల్లాడింది. ఒక్కసారిగా వాతావరణం కూల్ పడడంతో జనాలలు ఉపశమనం పొందారు. అకాల వర్షం కారణంగా మునగ, మామిడి సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతన్నలు వాపోతున్నారు. నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. భారీగా ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పలు ప్రాంతాలలో చెట్లు విరిగి పడడం జరిగింది. భారీగా కురిసిన వర్షానికి భూమి పదునై రైతన్నలు దుక్కులు దున్నడానికి ఉపశమనం పొందారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం కావాలి

**- బిజెపి కార్యకర్తల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి**



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన బీజేపీ మండల అధ్యక్షులు. మక్తల్ నియోజకవర్గం లోని బీజేపీ మండల అధ్యక్షులు నర్వ మండల కేంద్రంలోని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సమావేశమై పార్టీ ఆదేశాల ప్రకారం ప్రాథమిక మరియు క్రియాశీల సభ్యత్వం చేసిన వారి పేర్లను వీలైనంత త్వరగా జిల్లా అధ్యక్షుల వారికి అందజేయాలని సూచించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, దానికి మనమందరం సిద్ధం కావాలని, బీజేపీ కార్యకర్తల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాగనూర్ కృష్ణ మండల అధ్యక్షుడు నల్లే నర్సప్ప, మక్తల్ రూరల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షుడు అజిత్ సింహ్మా రెడ్డి, అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య అంజి మరియు ఆత్మకూరు మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ పాల్గొన్నారు.

# కార్మికుల దేశవ్యాప్త సమ్మె జులై 9 కి వాయిదా : సిఐటియు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టె నాలుగు కార్మిక కాడ్స్ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు స్వతంత్ర సంఘాలు ఆధ్వర్యంలో మే 20న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం ఆదివారము ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలపారు. అయితే పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్ లా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుద్ధమేఘాలు ఆవరించినాయి దేశం ఎదుర్కొంటున్న యుద్ధ వాతావరణం దృష్టిలో ఉంచుకొని జాతీయస్థాయి కార్మిక రైతు సంఘాలు 20న జరిగే జాతీయ సమ్మె జూలై 9న ఉన్నట్లు ప్రకటించాయి. మే 20 న సమ్మె బదులు దేశ వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన ర్యాలీలు చేయాలికావున ఉద్యోగ కార్మికులు రైతులు కూలీలు జులై 9న జరిగే జాతీయ సమ్మెను గ్రామీణ బందును విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలనీఉండాలని కోరారు

# ఆపరేషన్ సిందూర్‌లో పోమాల జవాన్లు

**- మాతృభూమి సేవలో పోమాల్ గ్రామ సైనికులు**



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** పహల్గామ్ నరమేధం తర్వాత,ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.ఈ ఘాతుకానికి పాల్పడిన పాకిస్తాన్ కి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి బుద్ధి చెప్పింది.ఈ ఆపరేషన్‌లో మండల పరిధిలోని పోమాల గ్రామ సైనికులు పాల్గొన్నారు. పాకిస్తాన్ రాజస్థాన్ బార్డర్‌లో పి విజయ్ కుమార్(జైసల్మీర్), జమ్ము పాకిస్తాన్ బార్డర్‌లో కె రమేష్(ఉధంపూర్),కె సురేష్ (అఖ్నూర్), పంజాబ్ పాకిస్తాన్ బార్డర్ లో వి లింగం (పఠాన్‌కోట్),కె రవి(ఫిరోజ్‌పూర్)లో విధులు నిర్వాహిస్తు ఆపరేషన్ సిందూర్ లో పాల్గోనడం జరిగిందని, ధీనికి ఆ యువ సైనికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గోనడం అదృష్టంగా భావిస్తున్నామని "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" (కన్నతల్లి, మాతృభూమి స్వర్గం కంటే గొప్పవని" మాతృభూమికి సేవ చేయడం గర్వంగా ఉందని అంటున్నారు పోమాల గ్రామ భారత సైనికులు.ఈ యువ సైనికుల పట్ల గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతూ,హర్షం వ్యక్తం చేశారు.

# చిన్ననాటి నుండే విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : డాక్టర్ విజయకుమార్





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** చిన్ననాటి నుండే విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని డాక్టర్ విజయకుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు, ఈ ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించారు, జిల్లా నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, క్రీడాకారులకు బంగారు పథకాలు ప్రశంస పత్రాలు అందజేశారు, రాష్ట్రస్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా దుస్తులు స్పాన్సర్ చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలోజిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం, విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు, జిల్లా అసోసియేషన్ అంజయ్య జాయింట్ సెక్రెటరీ రాచూర్ రాజు, శేఖర్, ప్రేమ్ సాగర్, రణం, డిఎం,లాయర్ సాబ్, అరుణ్, వ్యాయామ ఉపాధ్యాయులు పురం చందు, రమేష్, ప్రకాష్, ప్రశాంత్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఏఎస్ఐ ఆంజనేయులు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ ఆంజనేయులు వాహనదారులకు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తా లో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబంది, వాహనదారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం

**- మానవసేవే -మాధవసేవ. యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి మనుషులకు రక్తదానం చేసి ప్రాణం పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే పాలమూరు జిల్లా ఇప్పలపల్లి గ్రామానికి చెందిన డొక్క ప్రభాకర్ డొక్కా మాసమ్మ పాలమూరు బస్టాండు రోడ్డు దాటుతుండగా టిప్పర్ వచ్చి గుద్దడంతో తీవ్రమైన గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ఉస్మానియా హాస్పటల్కు పంపించగా రక్తస్రావం అధికంగా కావడంతో ఏ పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని డాక్టర్స్ నిర్ణయించడంతో అందుబాటులో ఉన్నా కానిస్టేబుల్ రాజు సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ను ఆశ్రయించడంతో ఎవరు దిక్కులేని వారికి యువశక్తి ఫౌండేషన్ మనవత్వ హృదయంతో స్పందించి ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్,నరేష్, రాజు, మహేష్, శ్రీను పాల్గొన్నారు

# యాంకి గ్రామంలో వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని యాంకి గ్రామంలో మండల వాల్మీకి అధ్యక్షులు కావలి అయ్యన్న ఆధ్వర్యంలో యాంకి గ్రామ వాల్మీకి కమిటీ ఎన్నిక. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నిరాజ్, కోశాధికారి కొత్తపల్లి ఆంజనేయులు, ఆధ్వర్యంలో ఈ యాంకి గ్రామ వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. యాంకి గ్రామ సలహాదారులు బీచుపల్లి సాయప్ప, డబ్బుల రాములు ఆదివారం రోజు యాంకి గ్రామంలో వాల్మీకి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. వాల్మీకి నూతన కమిటీ అధ్యక్షులు డబ్బుల నారాయణ, ఉపాధ్యక్షులు పాల్యం బాలరాజ్, గుజ్జుల రాజు, ప్రధాన కార్యదర్శి దేశాయ్ మంగేష్, కార్యదర్శి కావలి అంజి, ప్రచార కార్యదర్శి గుజ్జుల శీను, కోశాధికారి కాటే నరేందర్, కార్యవర్గ సభ్యులు బండి కృష్ణయ్య, డ్రైవర్ ఆంజనేయులు, బీచుపల్లి ఆంజనేయులు, డబ్బుల పెద్ద శీను, బోయ పెద్ద కథలప్ప, బోయ పెద్ద అంజి, గుడి కాడి పెద్ద ఆంజనేయులు, మేస్త్రి లింగప్ప, దేశాయ్ అంజన్న, గుజ్జుల నరసింహులు, పెద్దపులి ఆంజనేయులు, జింకల కురుమన్న, దూల చెన్నప్ప, గుడికాడ పెద్ద వెంకటన్న, డబ్బులు రాములు, పొర్ల సత్తన్న, దూల రాయప్ప, నూతనంగా వాల్మీకి సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల నాయకులు తిమ్మకొల్ల చిన్న అయ్యన్న, యువ నాయకుడు బోయపాటి నరసింహ, నర్వ మండల ప్రచార కార్యదర్శి కావలి కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# దుబాయ్ పర్యటన విజయవంతం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, మాజీ జడ్పీటీసీ తనయులు శివరాజ్ పాటిల్ కు మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. శివరాజ్ పాటిల్ ఇటీవల దుబాయ్ పర్యటన ను విజయవంతంగా పూర్తిచేసుకొని ఆదివారం మండలానికి విచ్చేసిన శుభ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వరస్వామి దేవాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాజ్ పాటిల్ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. ప్రశాంతమైన వాతావరణంలో దుబాయ్ టూర్ ను ముగించుకొని వచ్చినందుకు బీఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీమ్, రవి , అంబ్రేష్,చిన్న హన్మంతు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వసాత్రలను ఆదరిద్దాం - చేనేత కళను, కళాకారులను కాపాడుకుందాం

- వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్ పో
- నాణ్యమైన వస్త్రాలు - ఆకట్టుకునే వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో
- ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు ధరించాలని, తద్వారా చేనేత కళను, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. అందానికి, హుందాతనానికి, మన్నికకు మారు పేరైన చేనేత వస్త్రాలకు ఎప్పటికి ఆదరణ తగ్గదని, అందులో భాగంగానే వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారిలోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు వస్తున్న ఆదరణ నే నిదర్శనమని వారు పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పేరు గాంచిన కార్మికులు తాము స్వయంగా తయారు చేసిన నాణ్యమైన చేనేత వస్త్రాలు, జ్యువెల్లరీ వస్తువులను ఎక్స్‌పోలో వినియోగదారులకు అందుబాటులో ఉంచామని, వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తుందని వారు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీటాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బెనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ అధ్యక్షుడు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

# ఘనంగా రెడ్డిశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బోయిన్‌పల్లిలోని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇంటి వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి శాలువలు కప్పి సన్మానించారు. అనంతరం భువనగిరి రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహించిన వేడుకకు బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్, అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, మాజీ కార్పోరేటర్లు విచ్చేసి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి గ జమాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు బండకింది ప్రసాద్‌గౌడ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి మనోధర్‌రెడ్డి, పల్లపు రవి, చందర్‌రావు, కోట శ్రీనాథ్, సింగన్న బాలరాజ్, సహదేవ్, మేకల భార్గవరాం, ఎకే మురిగేష్, మన్నెం శేఖర్‌బాబు, బోయిన్‌పల్లి నర్సింహ, శ్రీమాన్, దర్మయ్య, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో సాంస్కృతిక శోభ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శిఖరం ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకులు పులిగొల్ల కృష్ణ-రాజేశ్వరి దంపతులు కుమార్తె మౌనిక-నితేశ్ జంట వివాహం కొత్తపేట వైష్ణోవిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నగరంలో పలు సాంస్కృతిక సంస్థల నిర్వాహకులు, కళాకారులు, గాయనీ గాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంకేరాము దంపతులు(రసమయి), కాపర్తి ప్రకాశ్ (శిల్పా ఆర్ట్స్)రఘుశ్రీ(మానస), పాలపర్తిసంధ్యారాణి (ఆకాంక్ష),ఏ. సురేందర్-పుష్పలత(కళానిలయం), లంకా లక్ష్మీనారా యణ(యువకళావాహిని), రాంచంద్రరావు(మానస సంస్థ , ఆధ్యాత్మిక కవి),కొత్త శ్రీనివాస్-కృష్ణవేణి దంపతులు (సమాజసేవకులు), గాయకుడు రవిమన్యు, గాయని పావని, మోహన్‌క్రిష్ణ యాంకర్, ఎంవీ,సుబ్రహ్మణ్యం(కామెడీ క్లబ్,వ విశాఖ),పి. అంజని(సమాజసేవకులు),యలవర్తి ధనలక్ష్మి(శంకరం వేదిక), 'యేభూషి ట్రస్టు' నిర్వాహకులుతో పాటు రిపోర్టర్స్-సతీశ్, షరీఫ్‌టీకేచారి, కరుణాకర్,టి. గౌరీశంకర్(తెలుగు విశ్వవిద్యాలయం)-తదితరులు పాల్గొనడం విశేషం!

# ఎఫ్‌టీఏ నృత్యోత్సవం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఫ్యూచర్ టీచర్ అకాడమీ ఫౌండర్/డైరెక్టర్ డా.రేవతీ ప్రసాద్‌చే గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం నృత్యవేడుక జరిగింది.డీసీపీ రాందాస్ తేజావత్,స్వస్థ్ -కల్చరల్ డైరెక్టర్ మీనాక్షి శ్రీనివాస్, సంధ్యాచెల్లీ,వేణుశ్రావణ్ యాంకర్ అతిథులుగా పాల్గొన్నారు. సమీక్షా,రియా,శ్రేష్ట, బృంద, ఆర్యా, శరణ్య, ఇవాన్షిక, అక్షర,అక్షత,ఆరాధ్య రికార్డు నృత్యోత్సవంలో పాల్గొని తమ ప్రతిభ చాటారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డి పట్టా పొందిన కంపె శిల్ప



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ లోని దూద్బౌలిలో పుట్టి పెరిగి, ప్రస్తుతం రాజేంద్రనగర్లోని బుద్వేల్ బృా ఎందావన్ కాలనీలో నివసిస్తున్న కంపె శిల్ప ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్డీ డిగ్రీ సాధించారు. కంపె నాగేశ్వర్ రావు, కంపె రమా దేవి దంపతుల పెద్ద కుమార్తె కంపె శిల్ప కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఇ) విభాగంలో డాక్టర్ టి. ఆదిలక్ష్మి పర్యవేక్షణలో ౖలా ౖలా అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ పట్టాను పొందారు. తమ పరిశోధనలో భాగంగా కంపె శిల్ప ఏడు (7)స్కోపస్ పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ మేడ్చల్ రోడ్డులోని కండ్లకోయ సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు డాక్టర్ కంపె శిల్పకు శుభాకాంక్షలు తెలిపారు.

# కులాంతర వివాహాలకు ప్రోత్సాహం

## -బోయినపల్లిలో బాండ్‌ల పంపిణీ చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,18): మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహ బాండ్‌లు అందజేశారు. ఎస్‌సి డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క జంటకు రూ.2.50 లక్షల విలువైన బ్యాంకు బాండ్‌లను పంపిణీ చేశారు. **లబ్ధిదారులు: అఖిల్-హరిప్రియ, బంగారి-అనూష, శరత్ కుమార్-మీనా.** ఈ **సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...**"కులాంతర వివాహాలు సమాజంలో మార్పుకు నిదర్శనం. ఇటువంటి జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, వారి భవిష్యత్‌కు తోడ్పడేలా ఉంటుంది. సమానత్వం బలపడేందుకు ఇలాంటి పథకాలు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ. తులసి కృష్ణ (అసిస్టెంట్ ఎస్‌సి డెవలప్మెంట్ ఆఫీసర్-ఎఫ్ఏసీ, మేడ్చల్), ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను

## ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

**తాండూరు మేజర్ న్యూస్(మే 18):** తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన వివాహ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని, జీపీర్, ఎంపీటీ,సల్లగార్డెన్, ఏఆర్,వెంకోబ, వినాయక, తదితర పక్షన్ హల్స్‌లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే ఇటీవలనే వివాహం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నేత వికాస్ జ్యోషి నివాసానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వాదించారు.అన్నీ పెండ్లి వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే నూతన జంటలను ఆశీర్వాదించారు.

ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురళీ కృష్ణ గౌడ్, బాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి నర్సిములు,బంటు వేణుగోపాల్, నర్సిరెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**యాలాల్ మేజర్ న్యూస్: (మే 18)** అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ర్యాలపేట నగేష్ యాదవ్ వివాహము యాలాల్ మండలం అచ్యుతాపూర్ గ్రామానికి చెందిన గాయత్రితో జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ వివాహానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిఏసిఎస్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమృతప్ప,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, చెన్నారం శివకుమార్,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి పటేల్, కొడంగల్ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్,పూర్ర వెంకటయ్య,యాలాల సంఘం నాయకుడు చెన్నారం లక్ష్మణ చారి,నర్సిరెడ్డి ర్యాలపేట మహిపాల్ వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే

## కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

- అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదు
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18)** ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రైతు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొందరు వ్యక్తులు కావాలనే కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులను తప్పుదోవ చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమలింగం, బిమ్ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి

## విరాళం అందజేత



విరాళం అందిస్తున్న దాత

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 18)** చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి చేవెళ్ల వాస్తవ్యులు అత్తెల్లి శేఖర్ రెడ్డి రూ.లక్ష 11వేలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన అత్తెల్లి శేఖర్ రెడ్డి కుటుంబానికి మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నస్వామిని వేడుకున్నారు. అనంతరం విరాళం అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టేకులపల్లి శ్రీనివాస్, దండు సత్తి, గుత్తి నర్సింహులు, పల్గుట్ట బాలయ్య, గణేష్, టేకులపల్లి మల్లేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

## వీరేశంను పరామర్శించిన ఎమ్మెల్యే

**యాలాల్ మేజర్ న్యూస్:(మే 18)** మండలం అగ్గనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,వేరేశం తండ్రి మరణించడంతో, ఈ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
19 మే 2025

## నేడు నల్లమలకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - డిసిసి ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్



**అచ్చంపేట మేజం న్యూస్.:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో నేడు 19 వ తేదీ సోమవారం మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించుటకై విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయనున్న కార్యక్రమాలను అచ్చంపేట నియోజకవర్గం ప్రాంత ప్రజలందరూ విచ్చేసి సభ విజయవంతం చేయగలరని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులం దరికీ ఆదివారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వర్యులు మొదటిసారి మన అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని కావున సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ అభిమానులు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మన అచ్చంపేట నియోజకవర్గానికి మొదటిసారి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా సంతోషకరమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారని,రాబోయే రోజుల్లో అచ్చంపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం ఆర్ఎన్ఆర్ రూ.2273

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ఆదివారం ఒక్కరోజే 15,082బస్తాలు వరి ధాన్యం వచ్చినట్లు, (ఆర్ఎన్ఆర్) ధాన్యం 10,478బస్తాలు కాగా,1010 ధాన్యం 4,604బస్తాలు వచ్చినట్లు(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ. 2,273 ధర లబించినట్లు, కనిష్టంగా క్వింటాకు రూ. 1,812ధర లబించినట్లు, వరి దొడ్డురకం1010దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ. 2,229 ధర పలికినట్లు, కనిష్టంగా క్వింటాకు రూ. 1,612ధర లబించినట్లు, మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు

**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల పరిధిలో అగ్రోస్ రైతు సేవా కేంద్రాలు 1, 2 మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రేష్మా ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగను పచ్చి రొట్ట ఎరువుగా ఉపయోగించడం వలన నేల యొక్క సారవంతత పెరిగి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు. ఇది మట్టి లో కర్బన శాతం ను పెంచి , మట్టి క్షారత్వాన్ని తగ్గిస్తుంది. తద్వారా రసాయన ఎరువులపై ఆధారపడే అవసరం తగ్గుతుంది. జీలుగ ధర క్వింటాలు ?14,250, సబ్సిడీ: ?7,125 30 కేజీల బస్తా ధర (సబ్సిడీ తర్వాత): ?2,137.50 రైతులు తమ తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలుసుకొని పర్మిట్ తీసుకుని, అగ్రోస్ రైతు సేవా కేంద్రం లేదా సహకార సంఘమునకార్యాలయం వద్ద నుంచి జీలుగ విత్తనాలు తీసుకోవాలని కోరారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి నారాయణ (45 )మోటార్ సైకిల్ పై వెళ్తుండగా వేగంగా వచ్చి టిప్పర్ అతని తలపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మరికల్ ఎస్సై రాము సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# భారత సైనికులకు అండగా మేముసైతం

### - ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా మహబూబ్ నగర్‌లో ఎంపి డైక్ అరుణ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

### - భారీగా తరలి వచ్చిన బీజేపీ శ్రేణులు, జిల్లా ప్రజలు, స్థానికులు, మాజీ సైనికులు, పోలీస్ అధికారులు









**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఆదివారం మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా, క్లాక్ టవర్ వరకు ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వందే మాతరం, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగిన పాలమూరు పట్టణ పురవీధులు. ప్రత్యేక ఆకర్షణగా మహబూబ్ నగర్ తిరంగా ర్యాలీలో జాతీయ గీతాలకు అనుగుణంగా చిన్నారుల నృత్యాలు చేశారు. మువ్వన్నెల జెండాలు, ఆపరేషన్ సింధూర్ ప్లకార్డులు, బ్యానర్లు. దారి పొడవునా కదలిచ్చని స్థానిక ప్రజానీకం .అశోక్ టాకీస్ చౌరస్తాలో నహీ ఛోడేంగే నహీ ఛోండేంగే.. పాకిస్తాన్ కో నహీ చోడేంగే, ముర్దాబాద్ ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ స్థానికుల నినాదాలు చేశారు. ర్యాలీలో పాకిస్థాన్ ఉగ్రవాదుల్లారా ఖాబార్ధార్, కాశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రవాద ఘటన తలుచుకుంటే రక్తం ఉడికింది అన్నారు. మన అక్క చెల్లెల్లు, అమ్మల నుదుటి బొట్టు తుడిచేసిన ఉగ్రవాదులను ఎప్పుడెప్పుడు మోదీ ఆధ్వర్యంలో దేశ సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజల్లో చెప్పుకోలేని సంతోషాలు నింపింది .తెల్లారేసరికి ఉగ్రవాద స్తవరాలను కుప్పకూల్చిన సత్తా మన సైనికులది ఏ ఆయుధం లేని అమాయకులను చంపడం కాదు, మీకు దమ్ముంటే మన సైనికులతో పోరాడాలి భారత సైనికులతో నేరుగా పోరాడే సత్తా పాకిస్థాన్ కు లేదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో మన సైనికుల దెబ్బతో పాకిస్థాన్ గజ గజా వణికిపోయింది అన్నారు. సైనికులందరికి సెల్యూట్ చేశారు. పాకిస్థాన్ తో చర్చలు జరపాల్సి వస్తే పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనే జరుగుతాయి. మన కోసం, దేశ రక్షణ కిసాన్ నిద్రహారాలు లేకుండా పని చేస్తున్న సైనికులకు మనం అంతా సలాం చేయాలి సైనికుల పోరరానికి సంఘీభావం భావంగా ప్రతి గ్రామంలో తిరంగా ర్యాలీ నిర్వహించాలి అన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు







**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** జూన్ 7వ తేదీన ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ఆదివారం మిడ్జిల్ మండలంలోని మున్ననూర్ టోల్ గేటు వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్‌ను మిడ్జిల్‌మండల ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు పర్యవేక్షణలో జిల్లా ఎస్పి డి. జానకి ఆదేశానుసారం వాహనాలను ఆపి కానిస్టేబుల్ శేఖర్, నరేందర్, వెటర్నరీ డిపార్ట్మెంట్ వెంకటేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కొనుగోలు, ధ్రువీకరణ, పత్రాలు లేని పశువులను తరలించినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎలాంటి ధ్రువీకరణ, అనుమతి ,కొనుగోలు, రసీదులు లేకుండా పశువులను వాహనాల్లో తరలించినట్లయితే వారిని పట్టుకొని కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయనున్నట్లు వారు తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద నుండి ఇతర ప్రాంతాలకు వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, కానిస్టేబుల్ శేఖర్, నరేందర్ ,వెటర్నరీ డాక్టర్ వెంకటేష్, మిడ్జిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో చీకటి పడితే చాలు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అక్రమా ర్కులు శనివారం తెల్లవారు జామున సీతారాం పేట్ సమీపంలోని మన్నె వాగు నుంచి ఎలాంటి అను మతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల ను తహసిల్దార్ కె ఎల్లన్న తన బృందంతో అర్ధరాత్రి సమా చారం అందడంతో దాడులు నిర్వహించి పట్టుకున్నారు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇలియాజ్ కు ట్రాక్టర్ల నెం.(టిఎస్ 06 యు డి7289) , ఆంజనేయులకు చెందిన ట్రాక్టర్ నెం.(టీఎస్06 యు సి5970) లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తహసిల్దార్ తెలిపారు మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

### - మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు కే.ఎం నారాయణ



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలో ఆదివారం మాచారం గోపాల్ రెడ్డి, టక్కరి అంజలయ్య,చాకలి హన్మంత్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు అనంతరం వివిధ గ్రామాలలో నూతన పెళ్లి వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించారు. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,జి చంద్రయ్య,ఎస్ కేశవులు, ఏం గోపాల్ రెడ్డి, బి రాములు, టి,బసయ్య, నిరటి అంజిలయ్య, ధ్యానమోని అనంతయ్య, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757